నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
మంగళవారం14
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# ప్రశాంతంగా ఎన్నికలు..... ఆనందం లో అధికారులు

-పెరిగిన పోలింగ్ శాతం-నేతల్లో మేకపోతు గంబీరం

నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )

**శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతం గా ముగిశాయి. అక్కడక్కడ చెదురు ముదురు ఘటనలు తప్పా ప్రశాంతం గా ఎన్నికలు ముగియడం తో అధికారులు ఊపిరిపీల్చుకొని ఆనందం లో ఉన్నారు.**





**పెరిగిన పోలింగ్ శాతం......**

జిల్లా లోని కందుకూరు, కావలి, ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, సర్వేపల్లి నియోజకవర్గాలలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఉంటే సర్వేపల్లి నియోజకవర్గం తిరుపతి పార్లమెంట్ పరిధిలో ఉంది. ఎన్నికలు ఉదయం ప్రారంభం కాక ముందే ఓటర్లు పోలింగ్ కేంద్రాలు వద్ద క్యూ లు కట్టారు. ఎప్పుడు లేని విధంగా యువత క్యూ లైన్ లో ఎక్కువ గా కనిపించారు. పోటీ పడి ఓటర్లు వస్తుండడం తో పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. కడపటి వార్తలు అందే సమయానికి కందుకూరు నియోజకవర్గం 78శాతం, కావలి నియోజకవర్గం లో 71శాతం, ఆత్మకూరు నియోజకవర్గం లో 70శాతం, కోవూరు నియోజకవర్గం లో 76శాతం, నెల్లూరు సిటీ 70శాతం, నెల్లూరు రూరల్ 69శాతం, ఉదయగిరి నియోజకవర్గం లో 76శాతం, సర్వేపల్లి నియోజకవర్గం లో 76శాతం, ఓట్లు పోలు అయినాయి. అయినా ఓటర్లు ఇంకా క్యూ లైన్ లలో తమ ఓటు హక్కు ను వినియోగించుకోవడం కోసం ఉన్నారు. పోలింగ్ మొత్తం పూర్తి అయితే ఈ పోలింగ్ శాతం పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయి.

**నేతల్లో మేకపోతు గంభీర్యం.....**

. పెరిగిన ఓట్ల శాతం తమఅనుకూలం అంటే తమకు అనుకూలం అంటూ రాజకీయ పార్టీ ల నేతలు మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తున్నారు. తమ ప్రభుత్వ పాలన లో అమలైన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ప్రజలు భారీగా ఓట్లు వేశారనియు అభ్యర్థుల విజయం ఖాయమని వైస్సార్సీపీ నేతలు చెబుతున్నారు. జగన్ పాలన పై ఇబ్బందులు పడిన ప్రజలు, యువత భారీగా తరలి రావడం తో పోలింగ్ శాతం పెరిగిందని తమ అభ్యర్థులు విజయం తధ్యమని తెలుగుదేశం, జనసేన, బి. జె. పి. ల కూటమి సంబరాలు చేసుకుంటుంది.

**ఈ. వి. ఎం. లో నేతల జాతకం......**

ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల జాతకం మాత్రం ఈ. వి. ఎం. ల లో నిక్షిప్తం అయి ఉంది. ఎవరు విజేతలో, ఎవరు పరాజితులో ఈ. వి. ఎం. లకు మాత్రమే తెలుసు. ఓట్ల లెక్కింపు జరిగే జూన్ 4వరకు అభ్యర్థులు గాలిలో



మేడలు కట్టుకుంటే వారి జాతకాలను ఆ రోజు ఈ. వి. ఎం. లు బయట పెడుతాయి.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**జిల్లాలో సుమారుగా 75 శాతానికి పైగా పోలింగ్**

**- ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ప్రముఖులు**

**- డీకే డబ్ల్యూ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్**

**నెల్లూరు, (మేజర్ న్యూస్)** 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సోమవారం ఉదయం ఏడు గంటలకు మొదలైన పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. ఉదయం నుంచి అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద క్యూలైన్లలో ఓటర్లు బారులు తీరి పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఉదయం 9 గంటలకు 9.51 శాతం, 11 గంటలకు 23.77 శాతం, మధ్యాహ్నం ఒంటిగంటకు 42.38 శాతం, మూడు గంటలకు 58.14 శాతం, సాయంత్రం ఐదు గంటల వరకు 69.95 శాతంగా పోలింగ్ నమోదయింది. సాయంత్రం 6 గంటల తరువాత కూడా పెద్ద ఎత్తున ఓటర్లు ఓటేసేందుకు క్యూలైన్లు వేచి ఉన్నారు. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు అధికారులు ఓటు హక్కు కల్పించారు.



**కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ సరళి పరిశీలించిన కలెక్టర్**

జిల్లా వ్యాప్తంగా 2470 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ కొనసాగగా, వెబ్ కాస్టింగ్ ద్వారా నెల్లూరు మున్సిపల్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. సాయంత్రం వరకు కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్ లోనే పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించి, ఎప్పటికప్పుడు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని, అక్కడక్కడ మాక్ పోలింగ్ సమయంలో ఈవీఎంలు మొరాయించగా, సకాలంలో ఇబ్బందులు పరిష్కరించి పోలింగ్ ప్రారంభించినట్లు కలెక్టర్ చెప్పారు. సాయంత్రం 6 గంటల లోగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించినట్లు కలెక్టర్ చెప్పారు.

**డీకే డబ్ల్యూ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్, పలువురు ప్రముఖులు**

నెల్లూరు డీకే డబ్ల్యూ కళాశాలలో



# నెల్లూరు నియోజకవర్గం

## ఓటు హక్కు వినియోగించుకున్న నారాయణ



**నెల్లూరు సిటీ( మేజర్ న్యూస్)**మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరం రామలింగాపురంలోని 166 పోలింగ్ బూత్‌లో నారాయణ ఓటు వేశారు. బూత్‌లో పోలింగ్ సరళిని అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ రోజు ఆంధ్ర రాష్ట్రంలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో నా ఓటు హక్కును 166వ బూత్‌లో వినియోగించుకున్నానని చెప్పారు. ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైందన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో చంద్రశేఖర్ రెడ్డి పరిశీలన.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:**నెల్లూరు 4,5 డివిజన్ లలో కిసాన్ నగర్ ప్రైమరీ స్కూల్, జాకీర్ హుస్సేన్ నగర్ ఉర్దూ స్కూల్,రంగనాయకులు పేట, పి యం అర్ హైస్కూల్లో పోలింగ్ సరలిని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరిశిలించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మనుక్రాంత్ రెడ్డి, కార్పొరేటర్ ఓబిలి రవిచంద్ర, సంక్రాంతి కళ్యాణ్,పొలంరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు.

### ఓటు హక్కును వినియోగించుకున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. నెల్లూరు రూరల్ పరిధిలోని మాగుంట లేఔట్ లో ఉన్న 176 బూత్ ఏస్ఆర్ కె ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చేరుకుని క్యూలో నిల్చుని ఓటు వేశారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్












కలెక్టర్ హరి నారాయణన్ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో పలువురు ప్రముఖులు క్యూలైన్లలో నిల్చుని కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పొదలకూరు మండలం తోడేరు లో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు మాగుంట లేఔట్ లోని ఎస్ ఆర్ కె హై స్కూల్లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి, కొండాయపాలెం గేట్ సెంటర్లోని మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో విజయ సాయి రెడ్డి, అల్లిపురం లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి ఇంకా పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## ఓటు హక్కును వినియోగించుకున్న వేమిరెడ్డి దంపతులు








**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు పార్లమెంటు ఎన్డిఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. నెల్లూరు రూరల్ పరిధిలోని మాగుంట లేఔట్ లో ఉన్న ఎస్ఆర్కె ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చేరుకున్నవారు క్యూలో నిల్చుని ఓటు వేశారు. వారితో పాటు ఓటు వేసిన వారిలో కుమార్తె నీలిమారెడ్డి కోడలు ఐషితారెడ్డి ఉన్నారు.

### పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన నారాయణ

### - మూలాపేటలోని పలు పోలింగ్ కేంద్రాల సందర్శన

### - ఓటింగ్ సరళిపై ఆరా తీసిన నారాయణ



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ మూలాపేటలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. స్థానిక టీడీపీ నాయకులతో కలిసి మూలాపేటలోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. స్థానిక అధికారులు, ఎన్నికల ఏజెంట్లను అడిగి పోలింగ్ సరళి ఎలా ఉంది, ఓటర్లకు అందుబాటులో ఉంచిన ఏర్పాట్లపై ఆయన ఆరా తీశారు. ఎన్నికలు సజావుగా సాగాలని, ఎక్కువ శాతం పోలింగ్ నమోదు కావాలని నారాయణ ఆకాంక్షించారు

# కోవూరు నియోజకవర్గం

## మర్రిపాడులో ఎన్నికలు ప్రశాంతం





**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్సై విశ్వనాథరెడ్డి చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎటువంటి తగాదాలకు గొడవలకు తావు లేకుండా పోయింది. దీంతో అటు నాయకులు ఇటు మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైనప్పటికీ మండలంలోని కొన్ని బూతులు వద్ద ఈవీఎంలు మొరాయించాయి. దీంతో ఓటర్లు తల్లడిల్లిపోయారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున క్యూలో నిలబడలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ క్యూలో గంటల తరబడి నిలబడి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మండల పోలింగ్ శాతం 82 కి చేరింది. ఎన్నడూ లేని విధంగా మండలంలో ఓటింగ్ శాతం పెరిగిందని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడంలో మహిళలే ఎక్కువ శాతం హాజరయ్యారు. మండల పరిధిలోని చుంచులూరు గ్రామంలో ఇరు పార్టీల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. దీంతో ఆ గ్రామంలో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఘర్షణను నిలిపి సర్ది చేశారు. దీంతో మర్రిపాడు మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.

# ఎన్నికల నియమావళికి తిలోదకాలు

### మొరాయించిన ఈవీఎంలు

### ఆలస్యమైన ఓటింగ్ ప్రక్రియ

### నామమాత్రంగా 144 సెక్షన్

**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల నియమావళిని తుంగలో తొక్కారు. కేంద్రాల నుంచి 100, 200 మీటర్ల తరువాత ఆయా పార్టీల శ్రేణులు కార్యకలాపాలు సాగించాలన్న నిబంధనలు పలుచోట్ల పాటించలేదు. పోలింగ్ బూత్ ల సమీపానే జనాలు గుమి కూడి ఉండటం,ఓటర్ స్లిప్పులు పంచడం, వాహనాలను ఇష్టారాజ్యంగా నిలపడం తదితర దృశ్యాలు దర్శనమిచ్చాయి.రెండు పోలింగ్ బూత్ కేంద్రాలకు ఒకే ఒక పోలీస్ కానిస్టేబుల్ విధులు నిర్వహణతో బార్కేడ్ ల వద్ద తోపులాట జరిగింది. ఇక పలు బూత్ లలోని ఈవీఎం మిషన్ లు సాంకేతిక లోపంతో మరాయించడంతో పోలింగ్ ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభమైంది. పోలింగ్ ఉదయం కొంత నిదానంగా ప్రారంభం అయినప్పటికీ మధ్యాహ్నం నుండి ఓటర్ల రాకతో ఊపందుకుంది. మండలంలో సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించిన పీకే పాడు, కమ్మవారి పల్లి గ్రామాలతో పాటు మినగల్లు, ఎగువపల్లి పోలింగ్ బూత్ ల వద్ద



టిడిపి వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తల మధ్య వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి.పీకే పాడు గ్రామంలో జరిగిన తోపులాటు కొంత ఉద్రిక్తత వాతావరణాన్ని సృష్టించింది. కమ్మవారిపల్లిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ పై కొందరు దురుసుగా మాట్లాడారు.ఎన్నికల ప్రక్రియ నేపథ్యంలో ప్రతిష్టంగా నిర్వహించాల్సిన 144 సెక్షన్ అమలు నామమాత్రంగానే కొనసాగింది అన్న అభిప్రాయం సర్వత్ర వ్యక్తం అయింది. ఆలస్యంగా ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లతో పోలింగ్ కేంద్రాల వద్ద రాత్రి వరకు బారులు తీరిన పరిస్థితులు నెలకొన్నాయి.

# ఏఎస్ పేటలో ప్రశాంతంగా ఎన్నికలు







**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండలంలో సోమవారం జరిగిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఉదయం నుంచేసందడిచేశారు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఉదయం నుంచే ఓటు వేసేందుకుబారులు తీరారు మండలంలోని ఏ ఎస్ పేట పందిపాడు అబ్బా సాహెబ్ పేట పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం లో కొంత సేపు మొరాయించాయి వెంటనే అధికారులు వాటిని పునరుద్ధరించి ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. అనుమసముద్రం గ్రామంలోవైసిపి మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి, జడ్పిటిసిసభ్యురాలు రాజేశ్వరమ్మ వినియోగించుకున్నారు అలాగే శ్రీ కొలను గ్రామంలో ఎంపీపీ పద్మజా రెడ్డి, టీడీపీ మండల కన్వినర్, అబ్బూరి రమేష్ నాయుడు, హసనాపురం గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఇరు పార్టీలకు సంబంధించిన నాయకులు కార్యకర్తలకు స్వల్ప వివాదాలు చోటుచేసుకున్నాయి పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు తహసిల్దార్ రవికుమార్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఎప్పటికప్పుడు వివరాలను సేకరించడం జరిగింది ఈ సందర్భంగా మండలంలోని అనుమసముద్రం ఏఎస్పేట పోలింగ్ కేంద్రాలో జరుగుతున్న ఎన్నికల సరళనిఆత్మకూరు వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు అలాగే ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి శ్రీ కొలను గ్రామంలో ఎన్నికల సరళిని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు నెల్లూరు పార్లమెంటు టిడిపిఅభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హసనాపురం గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల సరళని పరిశీలించారు

# నెల్లూరు క్లిన్ స్వీప్ చేస్తాం

### నెల్లూరు పార్లమెంటుతో పాటు ఏడు అసెంబ్లీ సిట్లు

### గెలుస్తున్నాం..విజయసాయిరెడ్డి

**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం, దాని పరిధిలోని ఏడు అసెంబ్లీ సీట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని పార్టీ ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం పార్టీ నాయకులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ఖలీల్ అహ్మద్, బీదా మస్తాన్ రావు తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు.. సోమవారం జరిగిన ఎన్నికల్లో అత్యధిక ఓటు శాతం నమోదు అయ్యిందని, అధిక శాతం ఓటింగ్ నమోదు ఐతే ప్రభుత్వానికి వ్యతిరేకం అని చెప్తున్నారు,కానీ అది నిజం కాదని చెప్పారు..రాష్ట్ర వ్యాప్తంగా87 శాతం మందికి పైగా సంక్షేమ పథకాలు అందుకున్నారని, వారంతా వైఎస్ఆర్ సిపికి ఓటు వేశారని చెప్పారు..టిడీపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి డబ్బుతోనే రాజకీయం చేయాలని చూసారని చెప్పారు. పార్లమెంటులోని వివిధ నియోజకవర్గాలలో100 కి 100 శాతం కి పైగా డబ్బు పంచారు కానీ ఓటింగ్ శాతం 60కి మించలేదు అని టిడిపి వారే అంటున్నారన్నారు..జిల్లా లో అన్ని సీట్లు గెలవ బోతున్నామని , అన్ని విధాలుగా జిల్లా ను అభివృద్ధి చేస్తానని బారోసా ఇచ్చారు.. వైఎస్అర్ సిపి సిటి నియోజకవర్గంలో ఓడిపోతారని మొదట్లో అనుమనం వ్యక్తం అయిననెల్లూరు సిటీ అభ్యర్థి ఖలీల్ నారాయణ మీద గెలవబోతున్నారని చెప్పారు.కోవూరు,నెల్లూరు సిటీ నియోజక వర్గాల్లో ఓటర్లకు 100 కి 100 శాతం డబ్బులు పంచారు,కానీ ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్ట బోతున్నాని స్పష్టం చేశారు.జిల్లా లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలవడం కోసం అందరం కలిసి పనిచేశారని కొనియాడారు.నెల్లూరు జిల్లా లో ఇంత శాతం ఓటింగ్ రావడం సంతోషంగా ఉందన్నారు..ప్రజలు సంక్షేమ పథకాలు మళ్ళీ తీసుకోవాలనే ఉద్దేశ్యం తో



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నీ మళ్ళీ గెలిపించుకోబోతున్నారని చెప్పారు. నెల్లూరు లో రౌడీయిజాన్ని అణగదొక్కుతామని చెప్పుకొచ్చారు.నెల్లూరు జిల్లా లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రూప్ కుమార్ యాదవ్ రౌడీయిజం సహించబోమని స్పష్టం చేశారు..మాజీ మంత్రినారాయణ ఆటలు ఇక సాగవని హెచ్చరించారు.జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఉత్సాహంగా అధిక సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషంగా ఉందన్నారు..జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు తోనే ప్రజలు అధిక సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు.జిల్లా లో అన్నీ నియోజకవర్గాల్లో 2019 కన్నా అత్యధిక మెజారిటీతో గెలుస్తామని తెలిపారు.. విజయసాయిరెడ్డి వచ్చాక జిల్లా లో వైసిపి పార్టీ లో కొత్త ఉత్సాహం వచ్చిందని చెప్పారు.

# ఆత్మకూరులో ప్రశాంతంగా సార్వత్రికఎన్నికల పోలింగ్





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో సోమవారం సార్వత్రికఎన్నికల పోలింగ్ స్వల్ప సంఘటనలు తప్ప ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి ,స్థానిక ఆర్డీవో కె.మధులత అన్నీ ఏర్పాట్లుగావించడం, అన్నీ జాగ్రత్తలు పాటించడంతో పాటు స్తానిక డిఎస్‌పి ఎన్.కోటారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసుబలగాలు బందోబస్తు నిర్వహించడంతో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. అన్ని పోలింగ్‌కేంద్రాల వద్ద పోలీసులు 144సెక్షన్ అమలుచేశారు. మొత్తం నియోజకవర్గంలో సాయంత్రం 5గంటలవరకు 67.21శాతం ఓటింగ్ నమోదుకాగా ఆరుగంటలవరకు పోలింగ్ కాగా అప్పటికే పోలింగ్‌కేంద్రాల్లో బారులుతీరిన ఓటర్లు ఓటుచేసే ప్రక్రియ రాత్రిపొద్దుపోయేంతవరకు జరగడంతో పోలింగ్ శాతం అధికారికంగా ప్రకటించడంలో ఆలస్యమైంది. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 2,13,287మంది ఓటర్లుండగా 278పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేయగా ఎలాంటి అవాంఛనీయసంఘటనలు జరుగకుండా పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆదూరుపల్లి, చెన్నవరప్పాడు, చుంచులూరు, చేజర్లలో స్వల్పంగా వాదోపవాదాలు చోటుచేసుకోగా పోలీసులు,అధికారుల జోక్యంతో సర్ధుబాటయ్యాయి. కొన్నిచోట్ల ఇవిఎంలు మొరాయించగా అధికారులు సరిచేసి పోలింగ్‌కు అంతరాయం లేకుండా చేశారు. కాగా పోలింగ్‌కేంద్రాల వద్ద అధికంగా ఓటర్లు బారులుతీరగా పోలింగ్ ప్రక్రియ ఆలస్యంగా సాగుతుండడంతో అధికంగా ఎండలో తీవ్రంగా అవస్థలు పడ్డారు. ఈ పోలింగ్ సక్రమంగా జరగదేమోనని, రిగ్గింగ్‌లు, ఘర్షణలు చోటుచేసుకుంటాయన్న ప్రచారం జోరుగా సాగగా అధికారయంత్రాంగం అత్యంత పకడ్బంధీగా ఎన్నికల సిబ్బందిని, పోలీసు బలగాలను, మైక్రోఅబ్జర్వర్లను, వీడియోలు, సిసికెమెరాలు, వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేసి అత్యంత అప్రమత్తంగా ఉంటూ ఉన్నతాధికారులు, పరిశీలకులు, కలెక్టర్, ఎస్‌పి తదితరులు పర్యవేక్షిస్తూ పోలింగ్‌ను ఎలాంటి చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించి అందరి మన్ననలు పొందడంతోపాటు సాగిన ప్రచారాలు నిజం కాకుండా చేశారు. ఈ ఎన్నికలు అధికారపార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం, ప్రధానప్రతిపక్షం తెలుగుదేశం అదే తరహాలో హెూరాహెూరీగా పోరాడింది. వివిధ పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్లు మొత్తం 13మంది బరిలో ఉన్నారు. రకరకాలుగా ప్రచారాలు జరిగినా పోలింగ్ మాత్రం ప్రశాంతంగా జరిగింది. అధికాయంత్రాంగం జరిగిన ప్రచారాలు, వివిధ ఫిర్యాదులనేపద్యంలో పటిష్టంగా ఏర్పాట్లు గావించి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారు. నేరుగా ఉన్నతాధికారులు నియోజకవర్గంలో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించడంతోపాటు సిబ్బంది, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విధులు నిర్వహించాలని సూచించడం జరిగింది. మొత్తంమీద పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నియోజకవర్గంలో ఓటర్ల వివరాలిలా ఉన్నాయి.

| వ.నెం | మండలం | పురుషులు | స్త్రీలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | మర్రిపాడు | 17531 | 17482 | 3 | 35016 |
| 2. | అనంతసాగరం | 17469 | 17747 | 3 | 35219 |
| 3. | ఆత్మకూరు | 25429 | 26981 | 1 | 52411 |
| 4. | ఏ.ఎస్.పేట | 13473 | 13953 | 0 | 27426 |
| 5. | సంగం | 17243 | 18323 | 1 | 35567 |
| 6. | చేజర్ల | 13741 | 13907 | 0 | 27648 |
| | మొత్తం | 1,04,886 | 1,08,393 | 8 | 2,13,287 |

## పోలింగ్‌ను పరిశీలించిన అభ్యర్థులు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ సార్వత్రికఎన్నికల పోలింగ్ సోమవారం జరుగగా అభ్యర్థులు ముమ్మరంగా పర్యటించి పోలింగ్‌సరళిని పరిశీలించారు. మాజీ మంత్రి, తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి తొలుత నెల్లూరులో ఓటువేసిన అనంతరం సంగం, ఆత్మకూరు,అనంతసాగరం,మర్రిపాడు,చేజర్ల ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సిబ్బందినడిగి వివరాలు తెలుసుకుంటూ పోలింగ్ సరళిని పరిశీలించారు. వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి తొలుత స్వగ్రామమైన మర్రిపాడు మండలంలో ఓటువేశాక ఆమండలంలో పలు పోలింగ్‌కేంద్రాల్లో పోలింగ్‌ను పరిశీలించి సిబ్బంది, తమ పార్టీ నాయకులనడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆయన చేజర్ల,సంగం,అనంతసాగరం, ఏఎస్‌పేట మండలాల్లో, ఆత్మకూరు పట్టణంలో పోలింగ్‌ను పరిశీలించారు. కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డి ఆత్మకూరులో తన ఓటును వినియోగించుకున్నారు. పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్‌ను పరిశీలించారు. మర్రిపాడు, అనంతసాగరం, ఆత్మకూరు, సంగం,చేజర్ల ,ఏఎస్‌పేట మండలాల్లో పోలింగ్‌నుగురించి తమ పార్టీనాయకులనడిగి తెలుసుకున్నారు. వివిద పార్టీలకు చెందిన అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా సోమవారం నియోజకవర్గంలో పర్యటించి పలుపోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు.



**సంగం,మేజర్‌న్యూస్:** సంగం జెడ్పీ హై స్కూల్ లో పోలింగ్ కేంద్రాలను వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి సందర్శించారు.పోలింగ్ బూత్ లలో ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. వైసీపీ కి మంచి అనుకూల వాతావరణం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ప్రజల నుండి మంచి స్పందన వస్తోంది అన్నారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఓటు హక్కు వినియోగించుకున్న ఖలీల్.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:**నెల్లూరు సిటీ వైసిపి అభ్యర్థి ఖలీల్ అహ్మద్ జండా వీధి పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన కనిపిస్తోందని, వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావడం ఖాయమని, ఖలీల్ అహ్మద్ తెలిపారు. బూతులో పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## ఆత్మకూరులో గంటగంటకూ పెరిగిన పోలింగ్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ఆత్మకూరులో సోమవారం సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ జరుగగా గంటగంటకూ పోలింగ్ శాతం పెరగసాగింది. సోమవారం ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రక్రియను సిబ్బంది ప్రారంభించారు. ఈదపా పోలింగ్ తక్కువగా ఉంటుందని అందరూ భావించగా ఉదయం ప్రారంభం లో మందకొడిగా ఉన్నా అనంతరం అధికంగా పోలింగ్‌కు ఓటర్లు తరలివచ్చారు. పోలింగ్‌కేంద్రాలవద్ద మహిళా ఓటర్లు అధికంగా కన్పించారు.ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా 9గంటలకు 8శాతం ఓటింగ్ నమోదైంది. 11గంటలకు 15.62శాతం, మధ్యాహ్నం 1గంటకు 41.08శాతం, 3గంటలకు 57.06శాతం, 5గంటలకు 67.21శాతంగా పోలింగ్ నమోదైంది. ఆరుగంటలవరకు జరిగిన పోలింగ్ నమోదు శాతం అధికారికంగా ప్రకటించేందుకు పొద్దుపోయేంతవరకు ఓటర్లు బారులుతీరి ఉండడంతో ఆలస్యమైంది.నియోజకవర్గంలో మొత్తం 2,13,287మంది ఓటర్లుండగా 278పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.అందరూ ఓటును వినియోగించుకోవాలని అధికారులు కళాజాత, సదస్సులు నిర్వహించి ముమ్మర ప్రచారం గావించడం ఒక ఎత్తుకాగా ప్రధానంగా ఇరుపార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు తమ పరిధిలో ఇంటింటికెళ్ళి ఓటర్లను పోలింగ్‌కేంద్రాలకు తరలించేందుకు యత్నించారు. పోలింగ్ సందర్భంగా ఆటోలు కూడా ఏర్పాటు చేసి ఓటర్లను తరలించసాగారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండేలా పటిష్టంగా ఏర్పాట్లు గావించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వచ్చినవారిచేత ఓట్లు వేయించారు. పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల ఇవిఎంలు మొరాయించగా ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉన్న వాటిని వినియోగించి పోలింగ్‌కు అంతరాయం లేకుండా చేశారు. ఆదూరుపల్లి, చుంచులూరు, చేజర్ల, చెన్నవరప్పాడుల్లో స్వల్ప వాగ్వివాదాలు జరిగి కొద్దిసేపట్లోనే సమసిపోయాయి.





**సంగం,మేజర్‌న్యూస్:** సంగం జెడ్పీ హై స్కూల్ లో పోలింగ్ కేంద్రాలను టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి సందర్శించారు.పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఓటింగ్ పక్కగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటింగ్ ప్రశాంత వాతావరణంలో జరుగుతుందని అన్నారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని తెలిపారు. టీడీపి కి అనుకూలంగా మంచి వాతావరణం లో ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు.మహిళలు,యువత బాగా స్పందించి ఓటు వేస్తున్నారని అన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

### కుటుంబ సభ్యులతో కలసి ఓటు హక్కు వినియోగించుకున్న కాకర్ల సురేష్..!



**వింజమూరు మేజర్ న్యూస్**ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులతో కలిసి వింజమూరులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో క్యూ లైన్ లో వెళ్లే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటి ఓటు హక్కును తమ కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు తల్లిదండ్రులు కాకర్ల సుబ్బానాయుడు కాకర్ల మస్తానమ్మ సోదరుడు కాకర్ల సునీల్ తదితరులు ఉన్నారు.

### ఓటు హక్కును వినియోగించుకున్న పందిటి



**వింజమూరు మేజర్ న్యూస్** జై మహాజన్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులుమందకృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారంఉదయగిరి నియోజకవర్గం వింజమూరు జెడ్ పీ హైస్కూల్ లో నెల్లూరు జిల్లా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు

### స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేకంగా అభిషేకాలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు నడుమూరు నందు వేంచేసియున్న శ్రీ గురప్ప స్వామి నాగవరపమ్మ అంకాలమ్మ అమ్మవార్లకు సోమవారం పర్వతలాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు ఉదయాన్నే స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేకంగా అభిషేకాలు జరిపించి పూజలు నిర్వహించారు స్వామివారిని అమ్మవార్లను సుగంధ పరిమళపుస్తమాలలతో ఆకర్షణీయంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు భక్తులు ఉదయాన్నే ఆలయాన్ని చేరుకొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు

# మండలంలో 77.12% పోలింగ్

### స్వల్ప వివాదాలు మినహా పోలింగ్ ప్రశాంతం

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ 77.12%గా నమోదైనట్లు తహసిల్దార్ కృష్ణారెడ్డి తెలిపారు మండలంలో 12 పంచాయతీలలో అక్కడక్కడ స్వల్ప వివాదాలు తలెత్తగా పోలీసులు సర్దుబాటు చేసి పోలింగ్ సజావుగా జరిగేలా చేశారు తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించారు పోలీసులు పోలింగ్ ఎలాంటి అంతరాయం కలగకుండా శాంతి భద్రతలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలతో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూశారు గతంలో కంటే ప్రస్తుత ఎన్నికలలో పోలింగ్ శాతం పెరిగినట్లు పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు



# పోలింగ్ సరళి పరిశీలించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**జలదంకి, మేజర్ న్యూస్ :-** నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జమ్మలపాలెం, జలదంకి గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి తో కలిసి మండల కేంద్రమైన జలదంకి లో జడ్పీ హైస్కూల్లో జరుగుతున్న ఎన్నికల పోలింగ్ సరళి ని పరిశీలించారు. చైతన్యం కలిగిన ఓటర్లు పోటెత్తారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎర్రటి ఎండను సైతం లెక్కచేయక ప్రజలు బారులు తీరి తమ ఓటు హక్కుని వినియోగించుకోవడం అభినందనీయమని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచనలు ఇస్తూ ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, కూరపాటి మాలకొండ రెడ్డి, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# రిజర్వు ఉద్యోగుల ఆందోళన.



**ఉదయగిరిమేజర్ న్యూస్.**ఉదయగిరి పట్టణంలోని బీసీ బాలికల వసతిగృహంలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రా 0గ్ రూమ్ ఎదుట ఎన్నికల విధులకు హాజరై రిజర్వులో ఉన్న ఉద్యోగులు సోమవారం రాత్రి నినాదాలతో కూడిన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ రిజర్వులో ఉన్న తమను రిలీవ్ చేసి రావాల్సిన నగదు ఇవ్వాల్సి ఉందన్నారు. తాము ఈ విషయాన్ని పలుమార్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నంగ్ అధికారి రాజారమేష్ ప్రేమక్కుమార్ ను ఆడిగినా ఆయన వద్ద నుంచి సరైన సమాధానం లేదన్నారు. రిజర్వులో ఉన్న తమకు తాగునీరు. మరుగుదొడ్లు, భోజనం తదితర సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని ఆవేదన వ్యక్త మ్ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న కొందరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు గురికావాల్సి వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్వో వచ్చి వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే వంటేరు



**జలదంకి, మేజర్ న్యూస్ :-**జలదంకి మండలం లో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. అందులో భాగంగా కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి తన స్వగ్రామైన బ్రాహ్మణక్రాక లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం మండలంలోని పలు పంచాయతీలలో పర్యటించి పోలింగ్ సరళి తెలుసుకుంటూ పర్యటన చేశారు ఎమ్మెల్యే అభ్యర్థి సురేష్ ను, ఎంపీ అభ్యర్థులను వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు, కార్యకర్తలు పాలుగోన్నారు.

## బ్రాహ్మణపల్లిలో ఓట్లు వేసిన వైసీపీ అభ్యర్థులు




**మర్రిపాడు మేజర్ న్యూస్** : జిల్లాలోని మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం ఆత్మకూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారి స్వగ్రామమైన బ్రాహ్మణపల్లి గ్రామంలోని రామాలయంలో ఉదయాన్నే ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. వీరితో పాటు నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి కూడా పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటును వేశారు.

# కావలి నియోజకవర్గం

## ఓటు హక్కును వినియోగించుకున్న కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ముసునూరు జడ్పీ హైస్కూల్లోనే పోలింగ్ స్టేషన్లోని తన ఓటును ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయాన్నే బార్లు తీరిన ప్రజలను చూసి తను సంతోషం వ్యక్తం చేశారు.వైసీపీ ప్రభుత్వం పై ప్రజలు కసిగా ఉన్నట్లు వారి ముఖ కవళికలలో కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రాబోయేది తెలుగుదేశం పార్టీ అని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కింపు తర్వాత ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే రామిరెడ్డి దంపతులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సోమవారం 2024 సార్వత్రిక ఎన్నికలు ఎన్నికల ఘట్టం కావలి పట్టణంలో పోలింగ్ ప్రారంభమైనది. ప్రారంభ దశలో పోలింగ్ స్టేషన్లో వద్ద ఓటర్లు బారులు తీరినారు. కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దంపతులు ముసునూరు లో ఉన్న పోలింగ్ స్టేషన్లో వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారి కుమారు సాకేత్ రెడ్డి, కోడలు మహిమ, అల్లుడు అఖిలేష్ రెడ్డి ,కుమార్తె స0హిత రెడ్డి ఉన్నారు

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన వేమి రెడ్డి ,వంటేరు.



**కావలి మేజర్ న్యూస్:** నెల్లూరు జిల్లా ఎంపీగా పోటీ చేయుచున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు కావలి మాజీ శాసనసభ్యులు వంటేరువేణుగోపాల్ రెడ్డి సోమవారం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల పోలీస్ పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లను కావలి రూరల్ మండలంలో తిరిగి అక్కడ జరుగుతున్న పోలింగ్ సిబ్బందితో మాట్లాడి పోలింగ్ ఎలా జరుగుతుంది సవ్యంగా జరుగుతున్నాయా లేదా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓటర్లను కూడా ఆప్యాయంగా పలకరించారు కలిగిరి ,జలదంకి, కావలి, కావలి రూరల్ ప్రాంతాల్లో పర్యటించారు. వేమిరెడ్డి సుమారు లక్ష ఓట్ల పైన మెజార్టీతో పైనే గెలుస్తామని వారు తెలిపారు.

# ఓటుహక్కును వినియోగించుకున్న ప్రముఖులు











ఆత్మకూరు,మేజర్‌న్యూస్: ఆత్మకూరు నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా అభ్యర్థులు, ప్రముఖులు తమ ఓటును స్వగ్రామాల్లో వినియోగించుకున్నారు. మాజీ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరులో తన ఓటును వినియోగించుకున్నారు. ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి , ఉదయగిరి వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డిలుతమ స్వగ్రామమైన మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో తన ఓటును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం ఉపాధ్యక్షుడు కొమ్మి లక్ష్మయ్యనాయుడు తమ స్వగ్రామమైన పుల్లనీళ్ళపల్లిలో, రాష్ట్ర తెలుగుదేశం ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబు కరటంపాడులో తమ ఓటును వినియోగించుకున్నారు. జిల్లాపరిషత్ మాజీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఆత్మకూరులో, జిల్లాకేంద్రసహకారబ్యాంకు మాజీ చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి లింగంగుంటలో, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు తన స్వగ్రామమైన సాతానుపల్లిలో, ఆత్మకూరు మండల జెడ్పిటిసి




సభ్యురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి తమ స్వగ్రామమైన అప్పారావుపాళెంలో, మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు తమ స్వగ్రామమైన ఆత్మకూరు మండలం నారంపేటలో, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి చెర్లోయడవల్లిలో తమ ఓటు వినియోగించుకున్నారు.ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, షేక్ సర్దార్, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్‌లు తుమ్మల చంద్రారెడ్డి, షేక్ సంధాని తదితరులు ఆత్మకూరులో తమ ఓటును వినియోగించుకున్నారు.

# చేజర్ల మండలంలో పోలింగ్ ప్రశాంతం.

**చేజర్ల, మేజర్ న్యూస్:** చేజర్ల మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో మొత్తం 27326 మంది ఓటర్లు ఉండగా అందులో 24228 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చేజర్ల మండలంలో 39 పోలింగ్ స్టేషన్లకు గాను సరాసరి మండలంలో 88 శాతం పోలింగ్ నమోదయింది. ఉదయం మందకోడిగా సాగిన పోలింగ్ క్రమేణ పెరిగి మధ్యాహ్నానికి 56% నమోదు కాగా సాయంత్రం పోలింగ్ ముగిసేనాటికి 88% నమోదయింది.

మండల కేంద్రం చేజర్లలో టిడిపి అత్యుత్సాహంతో జరిగిన తోపులాట మినహా మరి ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరగలేదు. మండలంలో జరుగుతున్న పోలింగ్ సరళిని ఆత్మకూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి పరిశీలించారు.

ఆయన వెంట చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిళ్ళ మాలకొండ రెడ్డి, తుమాటి వంశీకృష్ణారెడ్డి ఉన్నారు.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన స్వతంత్ర అభ్యర్థి సురేష్ బాబు.



**కావలి మేజర్ న్యూస్:** రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సోమవారం కావలి నియోజకవర్గం లో జరిగిన ఎన్నికల్లో భాగంగా కావలి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన గరే సురేష్ బాబు కావలి పట్టణంలోని అనేక పోలింగ్ స్టేషన్లను పరిశీలించి అక్కడి సిబ్బందిని పోలింగ్ శాతాన్ని ఎలా జరిగిందో అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, కావలి నియోజకవర్గం నుండి ఒకటి రెండు సంఘటన తప్ప ప్రశాంతంగానే పోలింగ్ జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికల ఫలితాల్లో ప్రజలు మార్పును కోరుతున్నారని వారు తెలిపారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 14 మే 2024

# సర్వేపల్లి నియోజకవర్గం

## రాష్ట్రమంతా వైఎస్సార్ సీపీ కి అనుకల పావనాలు విస్తున్నాయని..



### మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి..

**పొదలకూరు మేజర్ న్యూస్..** మండలం తోడేరు గ్రామంలో కుటుంబ సభ్యులతో కలసి మంత్రి కాకాణి ఓటు హక్కును వినియోగించుకున్నారు..అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు తనకు రెండు సార్లు ఎమ్మెల్యే గా అవకాశం ఇచ్చారని మూడో సారి కూడా గతంలో కన్న అత్యధిక మెజార్టీతో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా నన్ను గెలిపించబోతున్నారన్నారు..ఎమ్మెల్యే మంత్రిగా ఎన్నో అభివృద్ధి పనులు చేశానని,మిగిలిపోయినవి ప్రజలు కోరుకునేటువంటి పనులు రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు..ప్రజలు తనకు అండగా నిలుస్తునందుకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్ననారు

## ఓటింగ్ లేని చోట్ల రకరకాలైన గొడవలు సృష్టించాలని టీడీపీ నేతలు..

### మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి..

**పొదలకూరు మేజర్ న్యూస్..** పట్టణంలో జరుగుతున్న పోలింగ్ సరళిని చివరి నిమిషంలో మంత్రి కాకాణి పర్యవేక్షించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకున్న అంచనాల ప్రకారం గతంలో కన్నా ఈ సారి వైఎస్సార్ సీపీ కి సీట్లు పెరుగుతాయి అన్నారు..రాష్ట్రంలో ప్రజలు ఏకపక్షంగా వైఎస్సార్ సీపీ వైపు మొగ్గు చూపారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రాథమిక సమాచారం మేరకు 75 నుంచి 80 శాతం ఓట్లు నమోదు అయ్యాయని ఇది శుభపరిణామం అన్నారు..జగన్మోహన్ రెడ్డి దగ్గర లబ్ధిపొందిన ఆయా వర్గాలు రోజు ఆయన ఋణం తీర్చుకోవడం సంతోషమన్నారు..రాష్ట్రంలో వన్ సైడ్ పోలింగ్ జరిగిందని ఏకపక్షంగా వైఎస్సార్ సీపీ పక్షణ ప్రజలు నిలబడరన్నారు.




## తోటపల్లి గూడూరు లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**గూడూరు మేజర్ న్యూస్..** రాష్ట్రవ్యాప్తంగా సోమవారం జరిగిన శాసనసభ,లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీలకు సంబంధించి 50 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశారు.మండల పరిధిలో 51,600 ఓట్లు ఉండగా అందులో పురుషులు 19,946, మహిళలు 21,651 ఇతరులు ముగ్గురు ఉన్నారు. ప్రశాంతంగా జరిగిన ఈ ఎన్నికల్లో సుమారు 80 శాతం ఓట్లు పోలయ్యాయని అంచనా. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అక్కడక్కడ ఈవీఎంలు మొరాయించడం మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ప్రతి పోలింగ్ బూత్ వద్ద హెల్ప్ డెస్క్ లు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. అధిక జనాభా ఉన్న గ్రామాలలో ఒకటే పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడం తో ఓటింగ్ ఆలస్యమైంది. కొన్ని గ్రామాలలో రాత్రి 9 గంటల వరకు పోలింగ్ జరిగింది.

### ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించిన సోమిరెడ్డి



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండలంలోని వరిగొండ పంచాయతీ పరిధిలోని పోలింగ్ బూత్ లను సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి పోలింగ్ బూత్ ల వద్ద ఎన్నికల సరళని పర్యవేక్షించారు.ఆయన వెంట టిడిపి నాయకులు చిన్న బాబిరెడ్డి,కృష్ణ గౌడ్,కర్పూరం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శ్రమించిన ప్రతి ఒక కార్యకర్తకి ధన్యవాదాలు

### -కాంగ్రెస్ పార్టీనెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నేడు జరిగిన ఎన్నికల్లో సుమారు 72% పైగా నెల్లూరు జిల్లాలో ఓటు నమోదు చేసుకోవడం ఎంతో సంతోషం. ఎంతోమంది కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అహర్నిశలు శ్రమించి కాంగ్రెస్ పార్టీ విజయానికి ఎంతో కృషి చేశారని వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీలో అన్ని విభాగాలకు ,. ప్రధాన పాత్ర పోషించిన మహిళలకు ధన్యవాదములు అని అదేవిధంగా అన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ విజయానికి ఎంతో కృషి చేశారు వారికి అభినందనలు తెలుపుతూ. అహర్నిశలు శ్రమించిన జిల్లా డిసిసి మరియు కార్యవర్గం నకు కృతజ్ఞతలు. చివరిగా ఈ ఎన్నికల్లోసహకరించిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు.మీరు చూపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞుణ్ణి అన్నారు.

## పోలింగ్ ప్రశాంతం, బారులు తీరిన మహిళలు యువత చెదురు మధురు సంఘటన మినహా ప్రశాంతంగా పోలింగ్







**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల తీరు సోమవారం ప్రశాంతంగా జరిగింది ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమైన 9 గంటల వరకు పోలింగ్ శాతం చాలా తక్కువగా నమోదయింది తర్వాత ఒక్కసారిగా పోలింగ్ బూతులకు మహిళలు యువతులు చేరుకోవడంతో సాయంత్రం ఐదు గంటలకు 72% పైగా పోలింగ్ నమోదయింది పోలింగ్ బూతులు వద్ద జరుగు తీరును వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్లు పరిశీలించారు మొరాయించిన ఈవీఎంలు నియోజకవర్గ పరిధిలో కోరుకొండపాడు మండలంలోని 84 85 పోలింగ్ బూత్ లో ఉదయగిరి మండలం గంగిరెడ్డిపల్లి దుర్గం పల్లి దుత్తలూరు వింజమూరు తదితర ప్రాంతాల్లో ఈవీఎంలు మరాయించాయి సాంకేతిక కారణాలవల్ల గంట వరకు అవి పని చేయకపోవడంతో ఓటర్లు బార్లు చెదురు మొదలు సంఘటనలో అక్కడక్కడ నియోజకవర్గంలో చోటు చేసుకున్నాయి ఉదయగిరి సీతారాంపురం మండలం బసినేనిపల్లి సింగారెడ్డిపల్లి ఊరుకొండపాడు మండలంలో టోటల్ చెరువు పల్లి నార్త్ కొండాయపాలెం తదితర ప్రాంతాల్లో చిన్నపాటి గొడవలతో పోలీసులు రంగ ప్రవేశం చేసి గొడవలను ఆపారు సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో కురిసిన భారీ వర్షాలకు పోలింగ్కు కొంత అంతరాయం అనేది ఏర్పడింది స్ట్రాంగ్ రూమ్ వద్ద కుప్పకూలిన టెంట్లు ఉదయగిరి ప్రాంతంలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురు గాల "తో కూడిన భారీ వర్షం కురిసింది. సాయంత్రం సుమారు 5.15 నుంచి 7 గంటల వరకు భారీవర్షం కురవడంతో వేసేందుకు బూతు ల వద్ద క్యూలో ఉన్న ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పోలింగ్ ప్రక్రియ కొద్దిసేపు అంతరాయం డింది. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో ప్రజలు సెల్ ఫోన్ వెలుగుల్లో ఓటు వేయాల్సిన వచ్చింది . పోలింగ్ ప్రక్రియ ముగిసిన కేంద్రాల్లో అధికారులు సైతం సెల్ పో న్ లైట్ల వెలుగుల్లో ఈవీఎంల జింగ్, ఇతరత్రా పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయగిరి పట్టణంలో క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఎ వి యం ల పంపిణీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన టెంట్లు గాలులకు నేలకొరిగాయి. పోలింగ్ అనంతరం ఈవీఎంల అప్పగించేందుకు వచ్చిన ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎన్నికల విధులకు హాజరైన ఉద్యోగులకు వండుతు న్నా భోజనాలు సైతం వర్షానికి తడిశాయి. భారీవర్షం కారణంగా ఉదయగిరి పట్టణంలో మురికి కాలువలో పొంగి "ర్లడంతో రహదారులపై నీరు ఉదృతంగా ప్రవహించాయి. ద్విచక్ర వాహనాలు సైతం వర్షపునీటిలో మునిగాయి. ర్షం అనంతరం ఆరు గంటల వరకు క్యూలో ఉన్న ఓటర్లకుఉద్యోగులకు అధికారులు ఓటు వేసేందుకు అవకాశం కల్పిం డంతో రాత్రి వరకు కొన్ని పోలింగ్ కేంద్రాలు కొనసాగాయి.




సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు సిటీ -117 నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., స్థానిక డి.కె మహిళా కళాశాల పోలింగ్ కేంద్రంలో సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం నియోజకవర్గం పరిధిలోని వివిధ పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని పరిశీలించారు.









సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న నెల్లూరు జిల్లా చెందిన వివిధ శాఖల అధికారులు..

## టిడిపి నేతలలో ఫుల్ జోష్..

### ...కూటమి అభ్యర్థులదే విజయంపై లెక్కలు

### - జనసేన నగర అధ్యక్షుడు సుజయ్‌బాబు

### - పొంగూరు నారాయణతో జనసేన నేతల భేటీ



**నెల్లూరు ( మేజర్ న్యూస్)**కూటమి తరపున నెల్లూరు సిటీలో పోటీ చేస్తున్న మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మరియు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల విజయం తథ్యమని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు అన్నారు. సోమవారం ఆయన జనసేన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లుతో కలిసి నారాయణ క్యాంపు కార్యాలయంలో భేటీ అయ్యారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం వరకు నెల్లూరు నగరంలో జరిగిన పోలింగ్ సరళిపై విశ్లేషించారు. గత 60 రోజులుగా నెల్లూరు నగరంలో జనసైనికులు కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారపర్వంలో దూసుకెళ్లారన్నారు. వారికి నారాయణ .. కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసారి కచ్చితంగా నారాయణదే విజయం ఖాయమంటూ జనసేన నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# లక్షలు వ్యయం - భవనాలు శిథిలం





## -అనాదిగా పాలకుల నిర్లక్ష్యం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ప్రాంతంలో పలుచోట్ల అవసరం ఉన్నాలేకున్నా, అనుబంధ అవసరాలు తీర్చుకున్నా ముందస్తు చూపులేకుండా అనేక భవనాలను లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన పాలకులు వాటిని సద్వినియోగం చేయడం, నిర్మాణాలు నిలిచి ఉంటే పరిశీలించి పూర్తిచేయించడం, నిర్మించిన భవనాలు నిరుపయోగంగా ఉంటే వాటిని వినియోగంలోకి తెచ్చేలా తీసుకోవాల్సిన చర్యలు గురించి యోచించడం జరగనందున అనేక భవనాలు నిరుపయోగంగా, శిథిలమవుతూ కన్పిస్తున్నాయి. ఆత్మకూరులో గతంలో నిర్మించిన ఒక కమ్యునిటీహాలు మాత్రం సచివాలయంగా వినియోగిస్తున్నారు. ఇక అనేక భవనాలు నిరుపయోగంగా శిథిలమవుతుండగా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున పలు పాఠశాలలు మూతపడగా ఆ భవనాలు కూడా నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. గతంలో నువ్వురుపాడు మజరా పాతజంగాలపల్లిలో పాఠశాల లేకుండానే ఒక భవనం నిర్మించారు. అదెలా సాధ్యమైందో అప్పటి అధికారులకు తెలియాల్సి ఉంది. ఈ భవనం మాత్రం శిథిలమైంది. ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరంలలో పొదుపుమహిళలు స్వయం ఉపాధికోసం చేతివృత్తిగా కొన్ని వస్తువులను తయారుచేసి విక్రయించుకునేలా 3భవనాలు నిర్మించగా శిథిలమై దర్శనమిస్తున్నాయి. నెల్లూరు -ముంబాయి రహదారిపై ఆత్మకూరు మండలం కరటంపాడు మజరా సాతానుపల్లి గ్రామం గతంలో వరదతాకిడికి గురవుతుందని, పునరావాసం కావాలని వారంతా కోరడం, ప్రభుత్వం దాదాపు 25లక్షల రూపాయల వ్యయం చేయడం చకాచకా జరిగి రెండు దశాబ్దాలుదాటినా పునరావాసం పూజ్యం కాగా నిర్మించిన రెండు భవనాలు శిథిలమై కంపచెట్ల మధ్య దర్శనమిస్తున్నాయి. సాతానుపల్లికి సమీపంలో ఒకవాగు ఉండగా వర్షాకాలం ఆవాగు పొంగి ఈ గ్రామంలోకి నీరు ప్రవేశిస్తుండేవి. తరచూ వరద తాకిడికి గురవుతున్నందున తమకు ఎగువ ప్రాంతంలో గ్రామసమీపాన ఇంటిస్థలాలిచ్చి పునరావాసం కల్పించాలని వారంతా కోరారు. కరటంపాడు గ్రామ నాయకులు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, దావా పెంచలరావు, పఠాన్‌సాబ్జాన్‌ఖాన్‌లు ఈవిషయమై అప్పటి ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు దృష్టికి తీసుకెళ్ళగా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడి భూమికొనుగోలు పథకం ద్వారా ఒక రైతుకు చెందిన భూమిని కొనుగోలు చేయించి సాతానుపల్లికి చెందిన ఎస్సి,బిసిలు దాదాపు 100మందికి ఇంటినివేశనస్థల పట్టాలిచ్చారు. ఆస్థలం వద్దకు వెళ్ళే మార్గంలో అప్పట్లో దాదాపు 2లక్షల రూపాయలతో రోడ్డు నిర్మించారు. ఈమార్గంలో కాలువ ఉండగా దాదాపు 2లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మించారు. పునరావాస ప్రతిపాదిత స్థలంలో ప్రభుత్వం 3లక్షల వ్యయంతో పాఠశాల భవనం నిర్మించారు. అప్పటి ఎంపి ఉక్కాల రాజేశ్వరమ్మ తమ పార్లమెంటు నిధులు 8లక్షలు కేటాయించగా ఒక కమ్యునిటీహాలు నిర్మించారు. అయితే ఇంతగా చేసిన ప్రభుత్వం వారికి ఇళ్ళు మాత్రం కేటాయించలేదు. పెద్ద సంఖ్యలో ఇళ్ళు మంజూరు సాధ్యం కావడం లేదని నాయకులు కూడా చేతులెత్తేశారు. దాంతో ఐదారేళ్ళు పునరావాసం ఊపే లేకుండాపోయింది. 10సంవత్సరాల క్రితం కొందరికి ఇందిరమ్మపథకం ద్వారా పక్కాగృహాలు మంజూరు కాగా ఐదారు మంది పునాదులు నిర్మించారు. కానీ అప్పట్లో ఆయా కుటుంబాల్లో వివాహాలు చేసుకొని ప్రత్యేక నివాసం కోరుతున్న వారికి రేషన్ కార్డులు లేనందున ఇళ్ళు మంజూరు కాలేదని చెబుతున్నారు. కారణాలేవైనా లక్ష్యం మాత్రం నేటికీ నెరవేరకపోగా నిర్మించిన భవనాలు శిథిలమై దర్శనమిస్తున్నాయి. ఈ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇంటిస్థలాలిచ్చేలా నిర్ణయించగా కరటంపాడులో కూడా కొందరికి స్థలాలు ఇవ్వాలని పునరావాస ప్రతిపాదిత స్థలం ప్రాతిపాదించగా ఆగ్రామస్థులు,యువత పెద్ద ఎత్తున ఆర్డీవో కార్యాలయానికి తరలివచ్చి తమకు కేటాయించిన స్థలాలు తమకే ఉంచడంతోపాటు ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. అయితే సర్దుబాటు ధోరణలో ఒక ఎకరా స్థలం మాత్రం అర్హులైన పేదలకు కేటాయించేలా అంగీకారం కుదిరిందని, ఆమేరకు లేఅవుట్ తయారు చేశారని చెబుతున్నారు. అయితే మిగతా స్థలాల్లో తమకు దాదాపు 100 పక్కాగృహాలు మంజూరు చేస్తే నిర్మించుకొని అక్కడ నివాసాలేర్పరుచుకుంటామని సాతానుపల్లి వాసులు చెబుతున్నారు. ప్రభుత్వాలు లక్షలాది రూపాయల నిధులు వ్యయం చేసి నిర్మించిన భవనాలు నిరుపయోగం లేకుండా సత్వరమే లక్ష్యసాధనకు కృషిచేయకపోవడం వలనే ఇలాంటి పరిస్థిలు ఏర్పడుతున్నాయని ఈప్రాంత ప్రజలు వ్యాఖ్యానిస్తుంటారు. ఆత్మకూరు ప్రాంతంలో అలాంటి ఉదాహరణలు చాలానే ఉన్నాయి. మహిమలూరులో ఒక డ్వాక్రాభవనం అదేమాదిరిగా శిథిలమవుతోంది. ఎత్తిపోతల పథకాలు అనేకం మూలపడిపోయాయి. పలుచోట్ల విద్యార్థుల సంఖ్య తక్కుగా ఉన్నా అదనపు భవనాలు నిర్మించగా ఆపాఠశాలలు మూతపడ్డాక నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. పలుచోట్ల కమ్యునిటీహాల్స్ కూడా అదే పరిస్తితిలో ఉన్నాయి. డంపింగ్ యార్డులు కూడా శిథిలమే నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

**మహిమలూరులో నిర్లక్ష్యంతో నిధులు వృధా**

**-స్థల దాతల వ్యధ**

ఆత్మకూరు మండలం మహిమలూరులో 17సంవత్సరాలుగా ఓ అర్థాంతర నిర్మాణ భవనం అధికారుల,ప్రభుత్వ నిర్థక్ష్యానికి నిదర్శనంగా దర్శనమిస్తోంది. శ్లాబ్ వరకు నిర్మాణం జరిగిన ఈ భవనం వృధాగా ఉండగా భవననిర్మాణానికి స్థలం విరాళంగా సమకూర్చిన దాతలు వ్యధ చెందుతున్నారు. ఆత్మకూరు ప్రాంతంలో అనేక భవనాలు చూస్తుంటే ప్రభుత్వ నిధులకు జవాబుదారీతనం లేదనేందుకు సాక్ష్యాలుగా ఉంన్నాయి. మహిమలూరులో పొదుపుమహిళల సౌకర్యార్థం అప్పటి డిఆర్‌డిఏ అధికారులు ఒక డ్వాక్రా భవననిర్మాణం కోసం 1.5లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఈభవనం నిర్మిస్తే మహిళలు ఏదేని సమావేశాలు జరుపుకోవాలన్నా, అధికారులతో సమీక్షలు నిర్వహించాలన్నా సౌకర్యవంతంగా ఉంటుందని భావించిన ఆగ్రామానికి చెందిన తోట వెంకటశేషయ్య, చంద్రశేఖర్, సుధాకర్, బాబులు తమ తండ్రి దివంగత తోట నాగయ్య జ్ఞాపకార్థంగా 20అంకణాల స్థలం కేటాయించారు. భవననిర్మాణం ప్రారంభించి శ్లాబ్‌లెవల్‌కు పొదుపు మహిళల ఆధ్వర్యంలో పూర్తయింది. అనంతరం నిధుల కొరతతో నిర్మాణం నిలిచిపోయింది. ఇక అంతే నాటినుండి ఎంతగా అరిచిగీపెట్టినా ఈ భవనానికి మోక్షం లభించడం లేదు. చుట్టూరా కంపచెట్లు పెరిగి పోగా తాత్కాలికంగా ఇరుగుపొరుగువారు తమ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఈభవననిర్మాణం పూర్తిచేసేందుకు నిధులు కేటాయించి వినియోగంలోకి తేవాలని పదేపదే పత్రికలు ఘోషించినా పట్టించుకున్న నాధుడే కరువయ్యారు. గ్రామంలోకి అడుగుపెట్టగానే దర్శనమిచ్చే ఈ భవనం గురించి ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేనేలేవు. ఆత్మకూరు ప్రాంతంలో ఇలాంటి భవనాలు అక్కడక్కడా దర్శనమిస్తుంటాయి. సాతానుపల్లి సమీపంలో ఒక పాఠశాల భవనం, కమ్యునిటిహాల్ నిర్మించగా రెండు దశాబ్దాలుగా నిరుపయోగంగానే ఉన్నాయి. పట్టణంలో ఏసిఎస్ఆర్‌కాలనీ ప్రాంతంలో ఒక కమ్యునిటిహాల్ అలాగే ఉండగా ఇటీవల సచివాలయానికి తాత్కాలికంగా వినియోగిస్తున్నారు. పాతజంగాలపల్లిలో పాఠశాల లేకుండా భవనం నిర్మించగా ఎలాంటి వినియోగం లేకుండానే శిథిలమైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ భవనాలను పరిశీలించి వినియోగంలోకి తెచ్చేందుకు కొంతవరకైనా కృషి చేయాలని, మళ్ళీ నిధులు మంజూరుచేసి శిథిలభవనాలకు మరమ్మత్తులు చేసి ఏదేని ప్రత్యామ్నాయంగా వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.